

రచన
ఇంటింటి పత్రిక




## జయదేవ్ కార్టూన్లు



# 2018లో

# ఉగాది, పంద్రాగస్టు, దీపావళి పండుగలకు మాత్రమే ప్రత్యేక సంచికగా వెలువడుతుంది!

నవంబరు, 2017 సంచిక తర్వాత చందాదారుల వ్యవస్థ రద్దవుతోంది!
సరికొత్త ప్రణాళిక ప్రకారం :

✪ 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' (307-350) (400 పేజీలు) 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' ఐదవ భాగంగా శ్రీ విళంబి నామ సంవత్సర ఉగాదికి ముందే ఖచ్చితంగా వెలువడుతుంది!

✪ బకాయిలు లేని చందాదారులందరూ ఈ ప్రచురణలో పాక్షికంగా పరోక్ష భాగస్వాములు కాబోతున్న కారణంగా వారందరికీ ఉచితంగా పంపబడుతుంది.

✪ మిగతా వారికి కనీస మద్దతు ధర : రు. 1,400/-, రవాణా ఖర్చులు కలిపి! వారందరూ తప్పనిసరిగా ముందుగా సొమ్ము పంపించాలి.

✪ ✪ ✪

✪ 'రచన పంద్రాగస్టు ప్రత్యేక సంచిక' (240 పేజీలు) సకాలంలో వెలువడుతుంది. కనీస మద్దతు ధర : రు. 440/-కు మించదు, రవాణా ఖర్చులు కలిపి!

✪ 'రచన దీపావళి ప్రత్యేక సంచిక' (400 పేజీలు) సరైన సమయానికి వెలువడుతుంది. కనీస మద్దతు ధర : రు. 800/-కు మించదు, రవాణా ఖర్చులు కలిపి!

✪ ఈ రెండు ప్రత్యేక సంచికలనూ పొందడానికి 7వ పేజీలోని 'అంగీకారపత్రం' పంపడం తప్పనిసరి!

✪ ఈ ప్రత్యేక సంచికల కనీస మద్దతు ధరలను కేవలం వాటి తయారీకయ్యే ఈనాటి ఖర్చులను బట్టి అంచనా వేసి సూచించడమైంది.

✪ ✪ ✪

సరికొత్తగా పునర్నిర్వచించుకున్న ప్రణాళిక ప్రకారం ఇప్పటికి సంపుటి (మొదటి నాలుగు భాగాల) తయారీలో 80% పని పూర్తయింది.
అలాగే ఐదవ భాగం పని కూడా చాలా చురుకుగా కొనసాగుతోంది.
ఏవిధమైన రాజీ పడకుండా వీలైనంత త్వరగా 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'ని తయారించి రచనాభిమానులకు అందజేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతోందని మనవి!
పాతికేళ్ల 'రచన' కృషికి దర్పణం పట్టడం మా వంతు!
ఒక పత్రిక రజతోత్సవ సంపుటి ఇలా కూడా ఉంటుందా అన్న చందాన ఆశ్చర్యపోవడం మీ వంతు!



సంపుటి : 17
సంచిక : 7
అక్టోబరు : 2017

# రచన
ఇంటింటిపత్రిక

305

పేజీలు : 100
వెల :
రు.30/-

ముఖచిత్రం :: ఆనందనర్తనం :: చిత్రకారుడు : బాపు (1970)



చిరునామా : 1-9-286/2/P; "యద్దనపూడివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర)
హైదరాబాద్ - 500 044 :: ఫోన్: 040 - 2707 1500
ఇ-మెయిల్ : రచనపత్రిక@జిమెయిల్.కామ్ :: దర్శించండి : డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.రచన.నెట్



సంపాదకీయం : 5

కథ-కమామీషూ

ముఖచిత్ర కవిత
కిరణ్‌ప్రభ : 10

'స్మరణీయం'

పేజీలు : 97 - 98

## సీరియల్ రచనలు

గగనానికి ఇలకూ బహుదూరం - వసుంధర 13
డింకనేష్ - కవన శర్మ 34

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ - 305 - నిర్వహణ : సుధామ 10
ఫేమిలీ ఆల్బమ్ - మల్లాది వెంకట కృష్ణమూర్తి 66
కిరణ్‌ప్రభ కవిత - కరుణాకర్ రేఖాచిత్రం 80
సాహితీ వైద్యం - వసుంధర 88
ఉత్తరరచన 95

## కథలు

బహుళ తారల బొమ్మ - ఎలక్ట్రాన్ 24
మల్లికార్జున్ మాలిక్ కాపూర్
- కలశపూడి శ్రీనివాసరావు 29
కథాపీఠం కథ ... ఇల్లు - సన్నిహిత్ 45
కథాపీఠం కథ ... కృష్ణవేణి
- పి.ఎస్. నారాయణ 52
*ఈ నెల ప్రత్యేక బహుమతి పొందిన కథ ...*
ఆసరా - కె.వి.ఎస్. యోగానంద్ 60
దీపశిఖ - పాలెపు బుచ్చిరాజు 72
మానస గంగ - కె. శారద 77
ఓ బానిస
- ప్రతాప వెంకట సుబ్బారాయుడు 81

## కార్టూన్లు

జయదేవ్ 2


వచ్చే సంచిక... 26వ వార్షిక కథల ప్రత్యేక సంచిక! :: 140 పేజీలు :: రు. 50/-
వివరాలు 71వ పేజీలో

ఆ తర్వాతి సంచిక.................................. శ్రీ విళంబి నామ సంవత్సర ఉగాదికి
'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి'కి ఐదవ భాగంగా
'రచన ప్రతిష్ఠాత్మక ఉగాది ప్రత్యేక సంచిక'గా వెలువడుతుంది
450 పైచిలుకు పేజీలు :: రు. 1,400/-
వివరాలు వచ్చే సంచికలో...


ది వ్యూస్, ఒపీనియన్స్ ఎక్స్‌ప్రెస్‌డ్ అండ్ స్టేట్‌మెంట్స్ మేడ్ బై ది రైటర్స్, ఆథర్స్ అండ్ రీడర్స్ నీడ్ నాట్ నెసెసరిలీ బి దోస్ ఆఫ్ ది ఎడిటర్ అండ్ మేనేజిమెంట్ ఆఫ్ రచన ఇంటింటి పత్రిక. ఆల్ డిస్ప్యూట్స్ విల్ కమ్ అండర్ ది ఎక్స్‌క్లూజివ్ జ్యూరిస్‌డిక్షన్ ఆఫ్ రెస్పెక్టివ్ కోర్ట్స్ అండ్ ఫోరమ్స్ సిట్యుయేటెడ్ ఇన్ హైదరాబాద్ సిటీ ఓన్లీ.

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



రచయితలచే నిర్వహింపబడుతున్న ఏకైక పత్రిక!

**'రచన' కార్యాలయం**
**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500
✪ ✪ ✪
***సంపాదకుడు***
**వై.వి.యన్.ఆర్.యన్.తల్పశాయి**
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

## సంపాదకీయం

ఒక ప్రయత్నంలో ఒకరు...
ఎన్ని తప్పులు చేసినా పర్వాలేదు.
ఆ లక్ష్య సాధనలో ఒకరు...
ఎంత నెమ్మదిగా ప్రయాణించినా తప్పలేదు.
అయినా....
ఆ గమనంలో
ఎలాంటి ప్రయత్నం చేయని మిగతా వారి కన్నా
ఆ ఒకరూ ఎప్పుడూ ఒకడుగు ముందే ఉంటారు...
ఆ ప్రయత్నంలో...
ఆ లక్ష్య సాధనలో...
ఆ అవిశ్రాంత గమనంలో...

*'వెసులుబాటు కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారుగానీ... భారీ సంచికల వల్ల మీకు పనిగానీ, శ్రమగానీ తగ్గదు కదా'* అని ఓ రచనాభిమాని అన్నారు.

అది నిజమే!... ఆ రెండూ తగ్గించుకోవాలనే ఆలోచన ఎప్పుడూ లేదు. అలా అనుకుంటే 'రచన' ప్రచురణకు అతి పెద్ద 'చుక్క'నే పెట్టి ఉండేవాడిని. అయితే మరీ ఎక్కువ ఒత్తిడి లేకుండా కొంత తీరుబాటుగా పనులు చేసుకోడానికి వీలవుతుంది కదా అన్నదే ఆలోచన... చూదాం!

ఎంతో కాలంగా వాయిదా పడుతూ వస్తున్న *'బాపు బొమ్మలతో ఆనాటి ఆహ్లాదకర కథలు'* పుస్తకం తయారీలో మిగిలిన 20% పనులు *'రచన ఉగాది ప్రత్యేక సంచిక'* విడుదల కాగానే మొదలుపెట్టి, ఠంచనుగా *'రచన పంద్రాగస్టు ప్రత్యేక సంచిక'*తో పాటుగా విడుదల చేయడం జరుగుతుంది.

ఆ పైఏడాది, చాలా కాలంగా మదిలో మెదలుతున్న, 1960 లలో దీపావళి కథల పోటీలలో బహుమతులు పొందిన కథలతో భారీ సంకలనం ప్రచురించాలనే ప్రణాళిక కూడా ఉంది. దాని తాలూకు పనులూ ఇప్పటికే కొంతవరకూ బాగా ముందుకు నడి చేయి.

అలనాటి *'భారతి'*కి దాదాపుగా సమాన స్థాయిలో వెలువడిన నైజాం కాలం (1926 ప్రాంతాల) నాటి *'సుజాత'* (సంపాదకులు : పి.ఎన్. శర్మ / కె. బాలకృష్ణారెడ్డి) మాసపత్రికలోని లబ్ధప్రతిష్టులైన కథకుల కథలను ఏదో రూపేణా రచనాభిమానులకు అందించాలని కూడా ఉంది.

బాపుగారి *'శ్రీనాథ కవిసార్వభౌముడు'* స్టోరీబోర్డ్ అందరికీ అందుబాటులోకి తేవాలన్నదీ మరో కోరిక!

అలాగే వై. రాంబాబు&శాయి కథాసంపుటి కూడా తేవాలన్నది పైవాటి తర్వాత చివరి పనిగా మిగిలి ఉంది.

ఇంకా ఇలాంటి కోరికలు చాలానే ఉన్నాయి.

కాలక్రమేణా తప్పక ఆ కోరికలన్నీ తీర్చుకోగలననే నమ్మిక!

✪ ✪ ✪

*'రచన విహంగ వీక్షణ సంపుటి'* మొదటి నాలుగు భాగాలనూ దీపావళికి విడుదలచేయగలనేమో అనుకున్నానుగానీ, *'తొందరపడి ఓ కోయిల ముందే కూసింది'* అన్న మహాకవి దేవులపల్లి వారి వాక్కు గుర్తొచ్చిందేమో, ఈసారి దీపావళి ఓ నెల ముందే వస్తోంది. ఆ కారణంగా విడుదల తేదీలో తగిన మార్పు చేసుకోవాల్సి వచ్చింది.

*'అనుకున్న పని అనుకున్న సమయానికి చేయాలి'* అన్న నోటితోనే పెద్దలు *'నిదానమే ప్రధానం'* అని కూడా సుద్దులు చెప్పి ఉన్నారు కదా! అందుకే *'రచన విహంగ వీక్షణ సంపుటి'* ఐదు భాగాలనూ సంక్రాంతి : ఉగాదికి విడుదల చేయగలము.

ఈ ప్రచురణలో భాగస్వామ్యం స్వీకరించిన వారందరికీ ఖచ్చితంగా *'రచన విహంగ వీక్షణ సంపుటి'* విడుదలకు ఓ

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

## రద్దవుతున్న 'రచన' చందాదారుల వ్యవస్థ!!!

2018 నుంచీ ఉగాది, పంద్రాగస్టు, దీపావళి పండుగలకు ప్రత్యేక సంచికలను వెలువరించాలన్న నిర్ణయం తీసుకున్న దరిమిలా ఇప్పుడున్న 'రచన' చందాదారుల వ్యవస్థ రద్దవుతున్నది. ఆ కారణంగా :

1. 2018 నుంచి ప్రచురింపబడే ప్రత్యేక సంచికలకు ముందుగా సొమ్ము పంపాల్సిన అవసరం లేదు. ఆ పుస్తకాలు మీకు అందిన మీదటనే సొమ్ము పంపవలసి ఉంటుంది. అయితే, సౌలభ్యం కోసం అలా పంపగలమని ముందుగా, ఎదుటి పేజీలో ఇచ్చిన, అంగీకారపత్రం మాత్రం వెంటనే పంపించాలి.

2. గత మూడేళ్లలో శాశ్వత చందాదారులుగా నమోదు అయిన వారికి మాత్రం 2018 'రచన ప్రత్యేక సంచికలు' అన్నీ పంపబడతాయి. ఆ మీదట, 2019 నుంచి, వారు కూడా అందరి లాగానే సొమ్ము పంపాల్సిఉంటుందని గమనించగలరు.

3. ఇటీవల కొన్ని నెలలుగా చందాదారులకు చేస్తున్న మా విన్నపాలను మన్నించి చందాకాలపరిమితిని పొడిగించుకున్న వారికి ధన్యవాదాలు! అలా బకాయిలు లేని చందాదారుల కాలపరిమితి 350 సంచిక వరకూ ఉన్నవారందరికీ *'రచన ఉగాది ప్రత్యేక సంచిక'* (307–350) పంపబడుతుంది. చందాదారులు కాకుండా షాపుల్లో పత్రికను కొని చదివేవారూ, బకాయిలున్నవారూ *'రచన ఉగాది ప్రత్యేక సంచిక'* (307–350) కావాలనుకుంటే రు. 1,400/– వెంటనే పంపాల్సి ఉంటుంది.

బకాయిలు లేని విదేశీ చందాదారులు తమ ఇండియా చిరునామా, ఫోన్ నెంబరుతో సహా, తెలియజేస్తే *'రచన ఉగాది ప్రత్యేక సంచిక'* మాత్రం పంగలము.

4. సౌలభ్యం కోసం ప్రస్తుత సబ్‌కోడ్ నెంబర్లే అమలులో ఉండగలవు. ఉత్తరాలు రాసేటప్పుడు సబ్‌కోడ్ నెంబరు ఉదహరించడం తప్పనిసరి!

5. ఇలాంటి సరికొత్త ప్రణాళికను నిర్భీతిగా ప్రవేశపెట్టడానికి కారణాలు నాలుగు :

*ఒకటి : చందాదారులకు 'రచన' నుంచి ఎన్నడూ ఒక్క రూపాయి కూడా బకాయి ఉండకూడదన్నది!*

*రెండు : 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' విడుదల నాటికి 'రచన' బ్యాంక్ ఎకౌంట్‌లో మినిమమ్ బాలెన్స్ మాత్రమే ఉండాలన్నది!*

*మూడు : ఇప్పుడున్న జవసత్వాలు రేపటి దాకానో లేక మరో ఐదు పదేళ్ల దాకానో మరింతగా క్షీణించకుండా కాపాడుకోవాలనే స్వార్థం!*

*నాలుగు : 'రచన' చందాదారుల మీద మాకున్న అచంచల విశ్వాసం!!!*

'రచన' – రచనాభిమానుల మధ్య పాతికేళ్లకు పైగా కొనసాగిన పరస్పర అనుబంధం, నమ్మకం ఇక ముందు కూడా కొనసాగగలదనే మా విశ్వాసం!

– శాయి : సంపాదకుడు

వారం ముందుగానే తగు సమాచారం ఇవ్వగలము.

✪ ✪ ✪

ప్రతీ లెక్కలో చివర అడ్డగీత గీసి జవాబు రాసిన విధంగానే చందాదారుల కాలపరిమితి విషయంలోనూ *'అప్‌టు : 320'* దగ్గిర అడ్డగీత గీయడం జరిగింది. *'రచన ఉగాది ప్రత్యేక సంచిక'* 307–350 అని చూసిన కొందరు చందాదారులు, 'మా చందా 350లోపే అయిపోతుంది... ఇంకా పంపాల్సిన సొమ్ము వివరం చెబితే పంపుతా'మంటూ అడుగుతున్నారు.

320 పైబడి చందా కట్టిన వారందరికీ, ఇన్నేళ్లుగా మాతో కలిసి నడుస్తూ, కొన్ని అడుగులు ముందుకు వేసినందుకుగానూ, మరే చెల్లింపులూ స్వీకరించకుండా, *'రచన ఉగాది ప్రత్యేక సంచిక'* పంపడం జరుగుతుంది.

307 నుంచి 319 వరకూ చందా కాలపరిమితి ఉన్నవారు మాత్రం ఇదివరలో ప్రకటించినట్టు రు. 450/– పంపితేనే *'రచన ఉగాది ప్రత్యేక సంచిక'* పంపబడుతుంది. అలా పంపని వారు *'రచన ఉగాది ప్రత్యేక సంచిక'* కావాలనుకుంటే రు. 1400/– పంపక తప్పదు! అలాగే చందాదారులు కాకుండా బయట పత్రికను కొని చదువుతున్నవారు కూడా 'రచన ఉగాది ప్రత్యేక సంచిక' కావాలనుకుంటే రు. 1,400/– వెంటనే పంపడం తప్పనిసరి!

✪ ✪ ✪

*"'అలనాటి బాపు బొమ్మలతో ఆనాటి ఆంధ్రపత్రిక ఆహ్లాద*

## 'రచన' పంద్రాగస్టు / దీపావళి ప్రత్యేక సంచిక పుస్తకాలు ముందుగా అందుకోండి... ఆ తర్వాతనే సొమ్ము పంపండి!

### అంగీకారపత్రం

తేదీ : - - 2017

సంపాదకుడు - 'రచన'
1-9-286/2/పి ; రాంనగర్ గుండు దగ్గిర
విద్యానగర్ ; హైదరాబాదు - 500 044

అక్టోబరు, 2017 'రచన'లో ప్రకటించిన సరికొత్త ప్రణాళిక ప్రకారం *"పంద్రాగస్టు / 'రచన' దీపావళి ప్రత్యేక సంచిక"*లు పంపగలరు.

*"పంద్రాగస్టు ప్రత్యేక సంచిక"*తో పాటు విడుదలయ్యే *"అలనాటి బాపు బొమ్మలతో ఆనాటి ఆంధ్రపత్రిక ఆహ్లాదకర కథలు"* పుస్తకం కూడా కావాలి / అక్కర్లేదు.

నిర్దేశించబడిన వాటి ఖరీదును పుస్తకాలు అందగానే పంపగలనని ఇందుమూలముగా తెలియజేస్తున్నాను.

సంతకం :

**సబ్‌కోడ్ నెం. :**

పేరు మరియు పిన్ కోడ్‌తో సహా పూర్తి చిరునామా :

ఫోన్ నెం :

కర కథలు' పుస్తకం కూడా విడుదలవుతుందని ప్రకటించారుకదా... దాన్ని కూడా *"పంద్రాగస్టు ప్రత్యేక సంచిక"*తో పాటు కలిపి పంపండి అని కొందరు రచనాభిమానులు కోరేరు.

అందుకనుగుణంగా ఈసారి *'అంగీకారపత్రం'*లో తదనుగుణమైన మార్పు చేసేము.

ఇప్పటికే *'అంగీకారపత్రం'* పంపిఉన్నవారు ఆ విషయం ఫోన్ చేసి చెబితే సరిపోతుంది.

✪ ✪ ✪

1970లో శ్రీ చలసాని ప్రసాదరావుగారు ప్రారంభించిన 'వసుధ' మాసపత్రిక ఆవిష్కరణోత్సవ ఆహ్వానపత్రం కోసం బాపుగారు చిత్రించిన బొమ్మ ఈ నెల ముఖచిత్రంగా అందిస్తున్నాము. ఇది ఆ ఒక్క సందర్భంలో తప్ప మరెక్కడా ప్రచురింపబడలేదు. అడగని వారిది పాపం అన్నట్లుగా బాపుగారు రచించిన ఇలాంటి చిత్రాలు కోకొల్లలు. అవన్నీ అందరికీ అందుబాటులోకి తీసుకు రావాలన్న కోరిక పగటి కలే!

అడగంగానే మిత్రులు కిరణ్ ప్రభగారు ఈ చిత్రానికి ముచ్చటైన చిరు కవిత రాసిచ్చినందుకు ధన్యవాదాలు!

✪ ✪ ✪

గత సంచికలో ప్రకటించిన సరికొత్త ప్రణాళిక పట్ల రచనాభిమానులు పరిస్థితిని సవ్యరీతిలో అర్థం చేసుకుని స్పందించడం ముదావహం! ప్రతీనెలా 'రచన' అందుకోలేమన్న సత్యాన్ని జీర్ణించుకోలేకపోతున్నామన్న కొద్దిమందికి మా విన్నపం ఏమంటే రాబోతున్న భారీ 'రచన'లను నెలకో వంద పేజీల చొప్పున మాత్రమే చదువుకుంటూండమని. అలా ఒక అతి భారీ 'రచన' పుస్తకం పూర్తయ్యేసరికి మరో భారీ పుస్తకం అందగలదనే ఆశాభావంతో ఉన్నాము.

*వచ్చే సంచిక కథల ప్రత్యేక సంచిక!*
*పేజీలు : 140 :: వెల : రు. 50/-* శాయి **305**

# 2018 పంద్రాగస్టు / దీపావళి ప్రత్యేక సంచికలలో ప్రచురణార్థం కథలకు ప్రత్యేక ఆహ్వానం!

## ప్రచురింపబడిన ప్రతి కథకూ సముచిత పురస్కార పారితోషికం!

- ఈ ప్రత్యేక సంచికలు భారీ స్థాయిలో వెలువడనున్న కారణంగా ఉచిత ప్రతులు పంపడం సాధ్యం కాదు. ఆ కారణంగా కథకు కేటాయించిన పురస్కార పారితోషికం మొత్తం నుంచి ప్రత్యేక సంచిక ఖరీదును మినహాయించుకుని కథ ప్రచురింపబడిన ప్రత్యేక సంచికను కథకులకు పంపడం జరుగుతుంది. ఈ ముఖ్య నిబంధనకు అంగీకారమైన కథకులకు మాత్రమే ఈ ఆహ్వానం!!

### కథకులకు సూచనలు

- కథాంశం ఏదైనా కావచ్చును. కథలు వ్రాతప్రతిలో 20 పేజీలలోపు ఉంటే ఉభయతారకం.
- కథలు 'రచన కథాపీఠం కథల స్థాయి'కి దీటైనవిగా ఉండాలి. ఈ ఒక్క సూచనే ఎలాంటి కథలకు ఈ ఆహ్వానం అన్నది కథకులకు చెప్పకనే చెబుతుంది.
- ఇంతకు ముందు ఎక్కడా ప్రచురితం కాని రచనల్ని మాత్రమే పోటీకి పంపాలి. హామీపత్రం తప్పనిసరి!
- ఇ-మెయిల్ ద్వారా కథలు పంపినా, విధిగా పోస్టు ద్వారా పంపాలి. 'రచన' అచ్చు పత్రికని గుర్తుంచుకోవాలి.
- తగినన్ని పోస్టలు స్టాంపులు అంటించిన స్వంత చిరునామా గల కవరు జత చేసిన వారికి మాత్రమే ప్రచురణకు స్వీకరింపబడని కథలను త్రిప్పి పంపడం జరుగుతుంది. అయినా జెరాక్స్ కాపీలు ఉంచుకోవడం మంచిది, ఇండియా పోస్టు వారి సేవలను దృష్టిలో పెట్టుకుని.
- కథలు సంపాదకుడు, 'రచన' పేరిట, 'రచన' చిరునామాకి మాత్రమే పంపాలి.
- కథలు అందిన రెండు నెలల్లో వాటి ప్రచురణ గురించిన నిర్ణయం తప్పక తెలియజేయడం జరుగుతుంది.
- **కథలను సాధారణ ప్రచురణకు స్వీకరించడమంటూ ఉండదు.**
- సంపాదకునిదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు.
- కథకులు తమ చిరునామా; ఫోన్ నెం; ఇ-మెయిల్ వివరాలు స్పష్టంగా రాయాలి.
- పొట్టి పేర్లు, కలంపేర్లు ఉపయోగిస్తుంటారు కొందరు కథకులు. అంచేత చెక్కుల మీద రాయాల్సిన పేరు స్పష్టంగా తెలియజేయాలి.

**పంద్రాగస్టు ప్రత్యేక సంచికకు ముగింపు తేదీ : మే 21, 2018**

**దీపావళి ప్రత్యేక సంచికకు ముగింపు తేదీ : ఆగస్టు 21, 2018**

రచనలు పంపవలసిన చిరునామా :

సంపాదకుడు, 'రచన' ఇంటింటి పత్రిక : 1-9-286/2/పి : విద్యానగర్
హైదరాబాద్ - 500 044 (ఫోన్ : 040 - 27071500)

# 2018 శ్రీ విళంబినామ సంవత్సర ఉగాది / పంద్రాగస్టు / దీపావళి ప్రత్యేక సంచికలలో ప్రచురింపబడే

## విశిష్ట కథలకు / ప్రత్యేక రచనలకు / పజిల్స్‌కు పారితోషిక పురస్కారాలను రచనాభిమానులు అందజేయడం గురించి....

**'రచన'లో ప్రచురింపబడే కొన్ని సాధారణ కథలకు పురస్కారాలను**
**కొందరు రచనాభిమానులు అందజేస్తున్న సంగతి సర్వ విదితం!**
**సరికొత్త ప్రణాళికలో భాగంగా ఇకమీదట మరింత మెరుగైన**
**విశిష్ట స్థాయిగల కథలను మాత్రమే ప్రత్యేక సంచికలలో ప్రచురించాలన్నది మా సంకల్పం!**

**మంచి స్థాయి గల కథలకు దీటుగా**
**మెరుగైన పారితోషికం ఉండాలన్నది కూడా మా అభిమతం!**
**ప్రత్యేక సంచికలలో ప్రచురింపబడే ప్రతీ కథకూ రు. 3, 200/- చొప్పున**
(కథకుని ఉచిత ప్రతి ఖరీదుతో కలిపి) **పురస్కార పారితోషికం!**

**'కథాపీఠం' కథలకు పురస్కార ప్రదాతలున్నట్లుగానే**
**ప్రత్యేక సంచికలలో ప్రచురింపబడే ప్రతీ కథకూ/ప్రత్యేక రచనకూ/పజిల్‌కూ**
**సముచిత పురస్కార పారితోషికం ప్రదానం చేసేందుకు**
**రచనాభిమానులకు అవకాశం కల్పించాలనుకోవడం జరిగింది.**


**అలా పురస్కారాలను అందజేయాలనుకున్నవారు ఒక్కో కథా/ప్రత్యేక రచనా/పజిల్**
**పురస్కారానికీ రు. 4, 000/- చొప్పున పంపాల్సి ఉంటుంది.**
**పురస్కార ప్రదాతలకు ప్రత్యేక సంచిక ఉచిత ప్రతి పంపగలము.**

**పురస్కార ప్రదాతలు తగినంత మంది ముందుకు రాని పక్షంలో**
**రు.1,116/-** (ఉచిత ప్రతి ఖరీదుతో కలిపి) **మాత్రమే పంపగలము.**

\- సంపాదకుడు

# పజిలింగ్ పజిల్

నిర్వహణ
సుధామ



**305**

## ఆధారాలు

అడ్డం :

1. పావలా చివరకు తీసి కేళి చివర చేర్చి ముందు దీ ఉంచండి (4)
3. నాతి మధ్య గుల చవి గలదు (6)
7. బాపూజీయే! (4)
10. పుల్లాపుడక ముక్కున చేర్చి పక్షి కట్టేది (2)
11. దీనికి నీరెత్తినట్లు! (3)
12. తీసివేయకు తిండి, అన్నం (2)
13. తోటమాలి పెంచేది, సంరక్షించేది (3)
15. గుండె ధైర్యం అటుగా జాలే ఉంది (3)
16. సంకీర్తనాచార్యుడు నరసింహదాసుగారింటి పేరు (2)
19. ఎదురుగా ఉండటం (3)
21. రాక్షసుడు (4)
23. అందగత్తె అనే! (2)
24. ఇంద్రజాలం (3)
25. తాబేటి పై భాగం (2)
30. కోట బురుజు (4)
31. మేకను మధ్యలో కోసేసినా శరీరం ఉంది (2)
32. ఎముకల యందలి నేయి (2)
33. బట్టలకు నాలుగు చుక్కలు వేస్తే తెల్లదనం తెచ్చే లిక్విడ్‌గా ఒకప్పుడు బాగా ప్రసిద్ధం (3)
35. పట్టు అంటే దీనిదే పట్టు (3)
37. తలుపు (3)
39. ఒకప్పటి అనే ఓ విశ్లేషణం (2)
41. మధ్యలో మృతమయమైన ఖగపతి తెచ్చినది (4)
44. మాసము వైపు అని కాదండి బాబూ! చంద్రుడే (4)
45. చిలుము చివరకు పోయి రాక మధ్యలో చేరింది (4)
46. పూలగుత్తి (4)

నిలువు :

2. ఇటాలియన్ డిష్ పారాస్తే! లేదు రే! (2)
3. నేడు కాదు గతం (2)
4. కొంచెమైనా అని అర్థం. మధ్యలో వేసింది వలే! (4)
5. శ్రవణమొనర్చి (2)
6. అప్పాజీ అనబడే మంత్రి (4)
8. నవరసాలలో ద్వితీయము (3)
9. వస్త్రము (3)
10. గుంజ, కొరముట్టు (3)
14. ఇదో కాయ. నక్క పేరిటిదీ ఉంటుంది (2)
16. కాడ, బిసము (2)
17. పొగబండి (5)
18. సూర్యుడు వైతరణిలో ఉన్నాడు (3)
20. అష్టవిధ శృంగారనాయికలలో ఒకరు (3)
22. సుగ్రీవుని భార్య (2)
26. మనస్సు (3)
27. ముక్క, ఖండము (3)
28. బంగారము (3)
29. గుండీ పెట్టుకోవడానికి చొక్కాకు ఇది కుట్టాల్సిందే (2)
30. పుత్రులు (4)
33. వేడుక, సంబరం (3)
34. బౌద్ధమత గురువు (2)
36. రక్షకుడు (2)
38. ఉపయోగము, వ్యవహారము (3)
40. జీరాడులో కవచము (2)
42. పశువు, జంతువు (2)
43. తుంగదుమ్మ (2)

**పజిలింగ్ పజిల్ - 303**

**విజేతలు**

**ఆర్. రాధ (బెంగుళూరు)**

**ఎ.ఎస్.ఎన్. ప్రసాద్ (హైదరాబాదు)**


**విజేతలు కాని విజేతలు**

పి. దేవసేనమ్మ : రావులపల్లి కేశవరావు : కె.వి.ఆర్. సుబ్రహ్మణ్యం : పురాణపండ సౌభాగ్యలక్ష్మి వేలూరి దుర్గ : దేవత్రాజు వెంకట నరసింహారావు : కొమ్మూరి జానకీదేవి (హైదరాబాదు) : కొండుపర్తి సుందర జయరాం (భువనేశ్వర్) : టి.ఎస్. కళాధర్ (గుంతకల్లు) : చెరుకువాడ హర్ష (విజయవాడ) వారణాసి సరస్వతి (కాకినాడ) : ఎన్. విజయ (కాకినాడ) : కట్టుకోలు సుబ్బారెడ్డి (ఉయ్యూరు)

**అందరికీ రచనాభినందనలు!**

| | |
|---|---|
| రచన ఇంటింటి పత్రిక — పోటీ కూపన్ — **305** | పజిలింగ్ పజిల్ - 305 |
| 1-9-286/2/పి, విద్యానగర్, హైదరాబాద్ - 500 044 | పేరు: ______ **సబ్ కోడ్ నెం.**........... |
| మీ పూర్తి చిరునామా వివరంగా వ్రాయండి! | చిరునామా : ______ |
| | ఫోన్ నెం : **పిన్** |
| | ఇ-మెయిల్ ఐడి : |

పజిలింగ్ పజిల్ - 305 : బహుమతి : రెండు వందల రూపాయలు విలువగల మంచి పుస్తకాలు :: ఖచ్చితంగా చివరి తేది : **10-10-2017**



# ముఖచిత్ర కవిత :: ఆనందనర్తనం



మనసుల మధ్య
మాటలవంతెన నిలుపుకోవడం –
ఒక బంధం.. ఒక అందం..!
అనుకోకుండా అలముకొనే
మౌనానికి భాష్యం తెలుసుకోవడం –
ఒక కూర్పు.. ఒక నేర్పు..!!
బంధాలనూ, అందాలనూ
నేర్పుగా సమకూర్చుకున్న జీవితం –
అడుగడుగునా ఆనందనర్తనం!
మధురసంగీత సమన్వితం..!!

కిరణ్ ప్రభ

## పజిలింగ్ పజిల్ - 302 :: 'కీ' సొల్యూషన్

| | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 1 వె | న్న | 2 దొం | గ | | 3 భా | గ | 4 వ | త | 5 ము | | 6 స్వా | 7 తం | త్ర్య | 8 ము | |
| 9 అం | | | త | | 10 వం | | | ల | | ద్ధ | | | త్ర | | 11 ద్ధు | 12 క |
| 13 బు | ద్ధి | | 14 ర | 15 తీ | దే | 16 వి | | 17 రా | జ | రా | జు | | 18 ము | 19 ద్ర | | ష్టి |
| ధి | | 20 వా | | ట | | 21 మా | 22 రా | జు | | లు | | 23 గ | | 24 వం | 25 కా | య |
| | 26 సే | నా | ని | | 27 అం | | ధ | | 28 రో | | 29 ర | ణ | ము | | ను | |
| 30 జా | | కా | | 31 జీ | త | ము | | | 32 క | ష్టం | | ప | | | 33 క | 34 ల |
| 35 బి | డా | లం | | | ర్యా | | 36 ఆ | 37 క | లి | | 38 స్వా | తి | 39 ము | త్యం | | వ |
| ల్లి | | | 40 సౌ | | మి | | | దం | | 41 న | | | త్త | | 42 బా | ణం |
| | 43 కు | మా | రు | డు | | 44 ర | క్షా | బం | ధ | న్ | | 45 బు | వ్వ | లా | ట | |



# ఫేమిలీ ఆల్బం

## మల్లాది వెంకటకృష్ణమూర్తి

## సహచరి

**దేర్ ఉడ్ బి నో సొసైటీ ఇఫ్ లివింగ్ టుగెదర్ డిపెండెడ్ అపాన్ అండర్‌స్టాండింగ్ ఈచ్ అదర్!**
**- ఎరిక్ హోఫర్**

**ముం**దుగా ఓ మాట.

ఇటీవల ఓ ఫేమిలీ ఫ్రెండ్ మాతో మాట్లాడుతూ ఒకరు ఫేమిలీ అల్బుమ్ కాలమ్ మీద చేసిన కామెంట్‌ని చెప్పారు.




"మల్లాది ఎందుకు తన ఇంటి విషయాలన్నీ రాస్తాడు? పలచనవడం తప్పు. కాఫీ తాగుతూంటే వాళ్ళావిడ పిలిచిందని కాఫీ మానేసాట్ట. అది ఆయనలోని అహంభావమా? లేక పద్మజలోని అభిజాత్యమా..."

అలాంటి పాఠకులందరికీ ఒకటే సమాధానం. ఏ కుటుంబ సభ్యుల గురించి రాస్తున్నానో వారికి అభ్యంతరం లేనంతవరకూ అన్నీ బహిర్గతం చేసే అవసరం ఈ కాలంలో ఉంది.

ఎందుకంటే దీని పేరే 'ఫేమిలీ ఆల్బమ్!'

ఆల్బమ్‌లో అందమైన ఫొటోలే పెట్టుకుని బాగా రానివి పెట్టుకోక పోవడం మనందరికీ అలవాటు. అవీ పెట్టుకోడానికి ధైర్యం కావాలి. అది నాలో ఉంది. పదిమందికి తెలిసిన వ్యక్తులు తమ జీవితాల్లో జరిగేవి, అవి తమ ఇమేజ్‌ని తగ్గించేవైతే బయట పడటానికి ఒప్పుకోరు. ధైర్యం పొరపాటు మాట. దానికి నిజాయితీ ఎక్కువ అవసరం.

నేను ఆధ్యాత్మిక జీవితంలోకి ప్రవేశించాక అది నాలో బలపడింది. లేదా ఈ కాలమ్ నన్ను, మా కుటుంబ సభ్యులని పొగుడుకునేలా సాగేదేమో?

ఈ వ్యాసాన్ని పాఠకులు ఈ కోణంలోంచి అర్థం చేసుకుంటారని, మీ మనస్థత్వంలోంచి కాక రచయిత మనస్థత్వం లోంచి చూస్తారని ఆశిస్తాను.

నా జీవిత కథలోని ప్రధాన పాత్రల్లో ప్రధానమైంది పద్మజ. మా పరిచయం 1980లలో రచయిత–పాఠకురాలు సంబంధానికి చెందిన ఉత్తరాల ద్వారా జరిగింది. నేను రాసిన కథలు, సీరియల్స్ చదివి నాతో పద్మజ ఉత్తరప్రత్యుత్తరాలు చేసేది. అప్పటికే నాకు జరిగిన కొన్ని అనుభవాల వల్ల నా జీవితం ఖాళీగా ఉందనే భావన నాలో బలంగా ఉండేది. దాంతో ఒకరి పట్ల మరొకరికి ఆకర్షణ ఏర్పడింది. మొదటిసారి హైద్రాబాద్‌లో నిమ్స్ హాస్పిటల్లో 1983లో కలిసాం. తను సర్జరీకి అందులో చేరింది. నేను ఓ అమెరికన్ డాలర్ నాణాన్ని బహుకరించాను. ఆ సర్జన్ ఆఖరి క్షణంలో సర్జరీ అవసరం లేదని పద్మజని డిశ్చార్జ్ చేసేసారు. లక్కీ ఛార్మ్‌గా ఇప్పటికీ ఆ నాణెం పద్మజ దగ్గర ఉంది.

1984లో పద్మజ నా జీవితంలోకి ప్రవేశించింది.

ఈ ముప్ఫై మూడేళ్ళలో నాకో ఫేమిలీ ఆల్బాన్ని ప్రసాదించింది పద్మజే! నా ముక్కు మీద కోపాన్ని, నేను పెట్టిన బాధలని భరిస్తూ వస్తోంది. కోపం వస్తే ఎవరైనా అలుగుతారు. దాన్ని ఒకొక్కరు ఒకో విధంగా వ్యక్తం చేస్తూంటారు. నాకు కోపం వస్తే మాట్లాడబుద్ధి కాదు. దాంతో మౌనంగా

ఉంటాను. మనసు మండిపోతూంటే భోజనం చేయబుద్ధి కాదు. తను అధికంగా బాధ పడింది ఈ అలకల వల్లే అని నా అభిప్రాయం. ఐతే ఆధ్యాత్మికతలోకి వచ్చాక అది బాగా తగ్గింది. నిజానికి నా సైకాలజీకి నాకు ఎవరితో పడదు. తనది రాజీ మనస్థత్వం కాకపోతే ఏనాడో విడిపోయేవాళ్ళం. నిజానికి నేను విడిపోవాలని ప్రయత్నించిన సందర్భాలు ఒకటి రెండు ఉన్నాయి. మా సంసారం నిలవడానికి కేవలం పద్మజే కారణం... లేదా నేను ఈ రోజు ఒంటరిగాడిగా మిగిలిపోయేవాడిని.

పద్మజలో నాకు నచ్చిన లక్షణం అన్నీ మనసులో ఉంచుకున్నా పగ లేకపోవడం. మనసులోంచి మాత్రం పోదు. ఈ రోజుకీ *'మీరు గతంలో ఇలా చేసారు, అలా చేసారు'* అని కొన్ని క్రూరత్వాలని గుర్తుచేస్తూంటుంది. అవన్నీ ఎలా జ్ఞాపకం పెట్టుకుందా అని ఆశ్చర్యపోతూంటాను. ఉదాహరణకి ఊహని కడుపుతో ఉన్నప్పుడు 'నొప్పిగా ఉంది, హాస్పిటల్‌కి వెళ్దాం' అన్నదిట. అప్పుడు సెకండ్ ఫ్లోర్ నిర్మాణం జరుగుతూంటే వర్కర్స్‌కి పని చెప్పి మరోసారి పిలిచినా ఆలస్యంగా వచ్చానుట. హాస్పిటల్‌కి వెళ్ళిన అరగంటకి ఊహ పుట్టింది అని ఇటీవల ఏదో సందర్భంలో నిందిస్తూ చెప్పింది.

ఐదారేళ్ళుగా 'తమస్విని' అనే కలం పేరుతో కౌముది. నెట్‌లో 'సంసారంలో సరిగమలు' అనే శీర్షికలో కథలు రాస్తోంది. మా పెద్దమ్మాయి కావ్య *'ఈ నెల నీకు ఎవరి మీద కోపం వచ్చింది?'* అని నవ్వుతూ అడుగుతూంటుంది. తనకి ఎవరి మీదైనా కోపం వస్తే – కోపం వస్తే అనే కంటే హర్ట్ అయితే అనడం సరైనది – వారి మీద కథ రాస్తూంటుంది. ఎవరిని ఉద్దేశించి రాసిందో చదివితే వారికి మాత్రమే అర్థమవుతుంది. నాకు చెందిన ఒకరు అందుకు నా మీద అలిగారు కూడా! *'ప్రతీ నెలా నా మీద మళ్ళీ ఏం రాస్తారో అని భయపడుతూ చదువుతూంటాను'* అని ఆ వ్యక్తి నాతో అన్నారు.

*'నాకు మగాళ్ళంటే అసహ్యం. అందుకే ఈ జన్మలో నేను పెళ్ళి చేసుకోను. నా కూతుళ్ళని కూడా చేసుకోనివ్వను'* అని ఓ ఫెమినిస్ట్ అన్నదని చదివాను. ఇది జోకో, నిజమో కాని పద్మజలో సిసలైన ఫెమినిజం చాలా ఉంది. కాని పురుష ద్వేషి కాదు. చాలామందికి తెలిసిందే! సోక్రటీస్ భార్యకి సోక్రటీస్ మీద కోపం వచ్చి తీసుకెళ్ళే కడవలోని చన్నీళ్ళని ఆయన నెత్తి మీద కుమ్మరించి తిడితే, 'వాన, ఉరుములు కలిసి వస్తాయి' అని సోక్రటీస్ ప్రశాంతంగా తన శిష్యులతో అన్నాడట. సోక్రటీస్ భార్య ఎందుకలా ప్రవర్తించిందో రాసిన తన మొదటి కథ 'సోక్రటీస్ భార్య'లో నేను తనలోని ఫెమినిస్ట్‌ని చూసాను. కౌముది ఎడిటర్ మగవారే ఐనా శ్రీ కిరణ్‌ప్రభగారికి కూడా ఆ కథ నచ్చింది! తనలో భావుకత కూడా ఉంది అని పద్మజ కవిత్వాలు చదివితే నాకు అనిపిస్తుంది. చిన్నతనంలోనే ఏక్సిడెంట్‌లో పోయిన తండ్రి మీద రాసిన ఈ కవిత్వం చూడండి.

### నాన్న

*వృద్ధుడిగా నాన్న ఎలా ఉంటాడో*
*బట్టతలతో గాంధీ తాతలా బోసి నవ్వులు చిందిస్తాడో*
*పండిన తలతో హుందాగా వృద్ధాప్యాన్ని ఎంజాయ్ చేసేవాడో*
*వార్ధక్యం శాపం కాదు... అందంగా మలచుకుంటే*
*అది ఆనందకరమైన అనుభవించదగిన విషయమే అనే నాన్న*
*ఆ అనుభవాన్ని చవిచూడకుండానే నడి వయసులోనే రాలిపోయాడు*
*మరో పదేళ్ళల్లో నా కంటే చిన్నవాడవుతాడు నా చిన్నారి నాన్న*
*ఇరవై ఏళ్ళ నాడు పోయిన నాన్న రూపం*
*మనోఫలకంలో అస్పష్టంగా మారుతోంది*
*ఇంకొంత కాలానికి దేవుడిలా నాన్న కూడా ఊహా మాత్రంగానే*
*గోచరిస్తాడేమో అనుకుంటే మనసు మూగపోతోంది*
*తండ్రులు జీవించి ఉన్న నా వయసు వాళ్ళని చూస్తే ఈర్ష్యగా అనిపిస్తుంది*
*తాతలు ఆడించే పిల్లల్ని చూస్తే నా పిల్లల మీద జాలి కలుగుతుంది*
*అకాల మరణాలు లేని రామరాజ్యంలో పుడితే బావుండేదనిపిస్తుంది*
*వచ్చే జన్మలో నాన్నకి అమ్మగా పుట్టాలనిపిస్తోంది*

మా ఇద్దరికీ వయసులో పదహారేళ్ళ తేడా ఉంది. చాలా మంది కొత్తవాళ్ళు తనని నా పెద్ద కూతురుగా పొరబడుతూంటారు. తర్వాత నిజం తెలిసి సిగ్గు పడుతూంటారు. అందుకని నేను ముందే వాళ్ళకా ఇబ్బంది కలగకుండా 'మా ఇద్దరి మధ్యా పదహారేళ్ళ తేడా ఉంది' అని చెప్పేయడం నేర్చుకున్నాను.

తన మనస్థత్వం టీనేజ్‌లోనే ఆగిపోయింది. టీనేజ్ వాళ్ళల్లా ఆలోచిస్తుంది. అందుకే మా బంధువుల్లోని టీనేజర్స్

పద్మజతో అన్నీ మనసు విప్పి చెప్తుంటారు. బ్యూటీ కాన్షస్‌నెస్ ఎక్కువ. ఇది అమెరికాలో స్థిరపడ్డ మా పిల్లల నించి గత పదేళ్ళల్లో అయిన అలవాటు. మా మనవరాలు మొహం మీద గిచ్చితే మచ్చలు పడ్డాయని ఇటీవల పసుపు రాసుకుని వాటిని మాయం చేసుకుంది. మా పిల్లలు తల్లిని స్నేహితురాలిగా చూస్తారు. నాతో అలా ఉండరు. అది రెండు వైపులనించీ ఉండాలి అనుకోండి. పద్మజకి మరణం అన్నా, వృద్ధాప్యం అన్నా తగని భయం. కేన్సర్ అన్న మాట వింటేనే వణికిపోతుంది. బెంగుళూర్లోని తన అక్క రంగవల్లి కేన్సర్‌తో పోవడం పద్మజకి పెద్ద షాక్. తేరుకోడానికి చాలా సమయం పట్టింది.

చిన్నప్పటి నించి పిల్లల చదువు విషయంలో తనే శ్రద్ధ తీసుకునేది. 1999లో నేను ఆధ్యాత్మిక జీవితంలోకి వచ్చే దాకా మిగిలిన అన్నీ నేనే చూసుకునే వాడిని. ఆ తర్వాత ఆర్థిక వ్యవహారాలతో సహా అన్నీ తనకి అప్పచెప్పాను. నేటికీ అదే కొనసాగుతోంది. కుటుంబ వ్యవహారాలన్నీ తనే చూసుకుంటుంది. *'లిపి పబ్లికేషన్స్'* వెలువరించే పుస్తకాలని నేను టైప్ చేస్తాను. తను పేజ్ మేకప్ చేస్తుంది. కంప్యూటర్ సావీ. నెట్‌ని నాకన్నా ఎక్కువగా తనే వాడుతుంది. రైల్వే, విమానం రిజర్వేషన్స్, ఆన్‌లైన్ చెల్లింపులు లాంటివన్నీ తనే చూసుకుంటుంది. కంపేర్ చేసి ఏది చవకో గ్రహించే నేర్పు ఉంది.




తనకి ఎం.ఎ., చేయాలని ఉందని 1996లో నాతో చెప్పింది. నేను బి.కాం., ఐనా తను పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయడానికి ఒప్పుకున్నాను. డిస్టాన్స్ ఎడ్యుకేషన్‌లో ఎం.ఎ., పొలిటికల్ సైన్స్ చేసింది. అప్పటి ఇద్దరు క్లాస్‌మేట్స్ లావణ్య, వాణి ఇప్పటికీ పద్మజ ఫ్రెండ్స్. ఒకరిద్దరు చిన్ననాటి ఫ్రెండ్స్ తప్ప తనకి ఇంకెవరూ ఫ్రెండ్స్ లేరు. నేను ఇంట్రావర్ట్‌ని. తను ఎక్స్‌ట్రావర్ట్ ఐనా ఫ్రెండ్స్ తక్కువే! ఇటీవల మా అమ్మాయికి పెళ్ళి సంబంధాలు చెప్పమని తెలిసిన వాళ్ళని అడగాలని అనుకున్నాం. ఇద్దరం ఆలోచిస్తే ఇద్దరు, ముగ్గురు మించి మాకు దొరకలేదు!

నేను ఆధ్యాత్మిక జీవితంలోకి రావడం వల్ల మొదట్లో తను ఇబ్బంది పడ్డా, తర్వాత నించి తన మద్దతు కొనసాగుతోంది. తన సహకారంతో నేను ప్రతీ మంగళవారం మౌనం పాటించే వాడిని. అలాగే దసరా నవరాత్రులకి ఇంట్లోనే ఏకాంతం, మౌనం పాటించేవాడిని. మధ్యలో మంగళవారం మౌనానికి కొంత బ్రేక్ వచ్చినా ఇప్పుడు మళ్ళీ అది కొనసాగుతోంది.

తనలో నాకు నచ్చనిది క్రమశిక్షణ, ఆర్గనైజ్డ్‌గా ఉండటం మీద విముఖత. అవి నాకు ప్రాణం. ఫ్రిజ్‌కి మేగ్నెట్‌తో ఉంచిన కాగితం మీద వంటగదిలో ఏదైనా సరుకు ఐపోతే తక్షణం రాయమని చెప్పినా ఈ నాటికీ ఊహు... షాప్‌కి వెళ్ళి వచ్చాక కొన్ని మర్చిపోయానని చెప్పడం ఈ రోజుకీ జరుగుతూంటుంది. క్రమశిక్షణలో సంఘర్షణ తప్పదు. లేదా క్రమశిక్షణ అలవడదు. ఆ సంఘర్షణ తనకి ఇష్టం లేదు.

నాకు మాట్లాడటం పెద్దగా రాదు కాని తను మాటకారి. ఎవరైనా తప్పు మాట్లాడితే చాలా శాంతంగా తక్షణం సరైన జవాబు చెప్తుంది. సరిగ్గా పనిచేయని ప్లంబరో, హౌస్ లాక్డ్ అని రాసుకుని మాకు ఇవ్వాల్సిన సిలిండర్‌ని వేరొకరికి ఇచ్చే వాడో చేసే మోసాల విషయంలో నాకు కోపం వస్తే, నేను చెప్పిన మాటల్నే నాకు గుర్తుచేస్తుంది.

*'తక్కువ స్థాయి మనుషుల నించి ఎక్కువ నిజాయితీని ఆశించడం మన తప్పు'*

తన మీద క్రిమినల్ కేస్ వచ్చిన ఓ సందర్భంలో నర్గిస్ కొడుకు సంజయ్ దత్ ఇలా చెప్పాడు.

*"మా అమ్మ బతికుంటే నా మీదకి ఈ కేస్ వచ్చేది కాదు. మా అమ్మకి మా కుటుంబమే ముఖ్యం. మా నాన్నకి అలా కాదు"*

పద్మజ కూడా అంతే! తను, తన భర్త, ముగ్గురు పిల్లలు

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# కిరణ్ ప్రభ చిటారు కొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి)

రేఖాచిత్రం

## ఉన్నట్టుండి...!



ఏ రోజూ గుర్తింపుకు నోచుకోని
గడ్డిపూలు,
ఉన్నట్టుండి గుబాళించే గులాబీల్ని
తలపించాయంటే...
రోజూ చిరాకు కలిగించే
రణగొణ ధ్వనులే,
ఆ రోజు హిందోళ రాగాల సందడిలా
వినిపించాయంటే...
అద్దాన్ని ముక్కుతో ముద్దాడి
అల్లరిచేసే పిచ్చుక,
హఠాత్తుగా పాలపిట్ట అందాల్ని
సంతరించుకుందంటే...
తూరుపు కిటికీలోంచి చురుక్కు
మనిపించే సూర్యకిరణాలు,
ఒక్కో రోజు, వెన్నెల కిరణాల చందన
లేపనంగా అగుపించాయంటే...
అంటే...
నీ మానస వీణా తంత్రులనెవరో
మీటినట్లు!
నీ అంతరాంతరాల్లో పన్నీటి జల్లులెవరో
చిలికినట్లు...!!!

*(సెప్టెంబర్ 2003)*

# సాహితీ వైద్యం కథ

నిర్వహణ - వసుంధర

# ముందుమాట

## న కాంక్షే గ్రంథం కవి....

**క**థలు ఎక్కువే వ్రాశాను. చాలా బాగున్నాయంటూ ఫోన్లు వచ్చేవి. కానీ నేనెరిగినవారిలోనే చాలామంది నా కథలు చదవ లేదు.

'అందరూ పత్రికలు చదవరు. పుస్తకం వేయి. పదిమందికీ నీ కథల గురించి తెలుస్తుంది' అన్నాడో మిత్రుడు. ఐతే నా అభిమాన రచయిత కొడవటిగంటి కుటుంబరావు, 'ప్రచురణ వరకే నావంతు. నా రచనలన్నీ పుస్తకరూపంలో శాశ్వతమవా లంటే ఆ బాధ్యత సమాజానిది, నాది కాదు' అంటారని తెలుసు. ఐనా ప్రయత్నించాలనుకుని వాకబు చెయ్యగా, మంచి తెలుగు సాహిత్యం అందించడమే ఆశయంగా పెట్టుకున్న బ్రహ్మ పబ్లి షర్సు గురించి తెలిసింది. ఓనర్ ఆనందరావుని కలిస్తే, 'ప్రస్తుతం ఓ రాజకీయవాది స్వీయచరిత్ర, ఓ సినీతార భగవద్గీతపై వ్రాసిన వ్యాఖ్యానం ప్రచురించే పనిలో బిజీగా ఉన్నాను. ఇంకా వేరే కమిట్‌మెంట్లున్నాయి. కనీసం రెండేళ్లదాకా, కొత్త ప్రాజెక్ట్సు తీసుకోను. మీరు జగదీశ్‌ని కలుసుకోండి. నెల్లాళ్లలో పుస్తకమే రావచ్చు' అని జగదీశ్ వివరాలిచ్చాడాయన.

జగదీశ్‌ని కలిసి, ఎందుకైనా మంచిదని, రాయల్టీ లాంటివడ గనని ముందే హామీ కూడా ఇచ్చాను.

ఆయన నవ్వి, 'మీ రాయల్టీ విషయం తర్వాత. అయిదొందల కాపీల ప్రచురణకి అరవైవేలౌతుంది. పుస్తకాలు మీరే అమ్ముకో వాలి. డబ్బు రెడీనా?' అనడిగాడు.

తెల్లబోయాను. నా మొహం చూసి ఏమనుకున్నాడో, 'మేము క్వాలిటీకి రాజీపడం. చౌకగా కావాలంటే ప్రతాప్‌ని కలుసు కోండి' అని అతడా వివరాలిస్తే ప్రతాప్‌ని కలిశాను.

అతడు ముప్పైవేలకే ఒప్పుకుని, 'మీ పెట్టుబడిలో చాలా వరకూ వెనక్కొచ్చే మార్గం చెబుతాను. అనంతమూర్తిని కల వండి. మూడొందల దాకా మీ పుస్తకాలు లైబ్రరీలు కొనేలా చెయ్యగలడు' అన్నాడు. కానీ అనంతమూర్తి, 'రాష్ట్రం రెండుగా విడిపోయేక, మన లైబ్రరీలు పుస్తకాలు కొనడం ఆపేశాయి. రెండు ప్రభుత్వాలూ ముఖ్యవిషయాల్లో బిజీగా ఉండి ఈ విషయం పట్టించుకోవడం లేదు. మీరు రమాకాంతాన్ని కల వండి. ఆయన పలుకుబడి ఉన్న రాజకీయనేత. ఇటీవలే తెలుగు భాషకీ, సాహిత్యానికీ లభించాల్సిన ప్రాధాన్యం గురించి చాలా వేదికలపై ఆవేశంగా ఉపన్యాసాలిచ్చాడు కూడా' అన్నాడు.

రమాకాంతం నన్ను సాదరంగా ఆహ్వానించి, 'మీ కథలు చదివాను. మీ కథొకటి నాకింకా గుర్తుంది' అని అందులో ముఖ్యాంశాల్ని కూడా ప్రస్తావించాడు. 'ప్రస్తుతం రాజకీయాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ప్రతిపక్షాలేమో బురద జల్లే పనిలో ఉంటే, పాలకపక్షాలేమో ఉన్న ఓట్లని కాపాడుకునే ప్రయత్నంలో ఉన్నాయి. ఓట్లు లైబ్రరీలో దొరకవు కదా, రోడ్లమీదుంటాయి. అందుకని రోడ్ల కోసం వేల కోట్ల నిధులు కేటాయిస్తాం. మరి పుస్తకాలు రోడ్లమీదుంటే బాగుండదు. వ్యక్తిగతంగా ఏమైనా చేద్దామన్నా, కథల్రాసేవాళ్లకి గ్లామరు లేదు. మా బ్రాండ్ అంబా సిడర్లు గ్లామరున్న ఆటగాళ్లూ, తారలూను' అని ఓ క్షణం ఆలో చించి, 'సాహితీపరులకీ, కళాకారులకీ వ్యక్తిగతంగా డబ్బిచ్చి ఆదుకునే ప్రముఖ వ్యాపారి జోగిరాజుగారు నాకు తెలుసు. నేను చెప్పానని వెళ్లి ఆయన్ని కలుసుకో' అన్నాడు.

జోగిరాజుగార్ని కలిశాను.

ఆయన ఇంటిగేటు ముందు ఇద్దరు కాపలావాళ్లు. ఇంటి చుట్టూ నందనవనంలాంటి తోట. పోర్టికోలో ఖరీదైన కారు. ఇల్లు దివ్యభవనం. ఆయన కట్టింది బంగారు జరీ అంచు పట్టుపంచె. చేతి వేళ్లు పదింటికీ పది ఉంగరాలు.

రచయితని కాకపోతే, ఆయన దర్శనం అందరికీ నాకంత సులభంగా దొరకదుట. ఆయన్నీ ఆయనింటినీ చూస్తుంటే కూర్చోమన్నా సోఫాలో కూర్చుందుకు భయమేసింది. ఆయన ఆప్యాయంగా పలకరించి, ఆత్మీయంగా మాట్లాడి, 'నెల క్రితం కాబోలు ఓ రచయిత పుస్తక ప్రచురణకి, ఏదో ఉడతాభక్తిగా మామూలుగా ఇచ్చే మూడువేలిచ్చాను. అంతలో బిజినెస్‌లో పాతిక కోట్లు లాసొచ్చి డీలా పడిపోయాను. అప్పుడనిపించింది – ఇంత నష్టం భరించేను, రచయితలకిచ్చేది కాస్త పెంచి ఐదు వేలు చెయ్యలేనా అని. చేస్తాను, ఆ నష్టం పూడుకుని మరింత లాభం రాగానే – మొట్టమొదట నీకే కబురంపుతాను. అందుకో పదినెల్లు పడుతుంది. ఇప్పుడు నాకో మిస్డ్‌కాలియ్యి, నీ నంబరు నోట్ చేసుకుంటాను' అంటూ తన లాల్చీ జేబులోంచీ బంగారపు కేసులో ఉన్న ఐఫోన్ తీశాడు.

మళ్లీ వేరెవర్నో కలవమని చెప్పని ఆయన ఔదార్యాన్ని మన సులోనే మెచ్చుకుని నేనాయనకు మిస్డ్‌కాలిచ్చి అక్కణ్ణించి బయటపడ్డాను.

నాలుగు రోజుల తర్వాత ఆయన్ని టివిలో చూశాను. వినా యకచవితికి చేసిన ఓ బరువైన లడ్డుని పాతిక లక్షలకి పాడి తన స్వంతం చేసుకున్నాడాయన. ఆ సందర్భంగా మీడియా కిచ్చిన ఇంటర్వ్యూలో, 'ఇటీవలే వ్యాపారంలో పాతిక కోట్లు నష్టపోయాను. లేకపోతే ఈ లడ్డూని ముప్పై లక్షలకి పాడి ఉండేవాణ్ణి' అంటున్నాడాయన. ఎందుకో నాకు కొడవటిగంటి వారి మాట గుర్తొచ్చి సూక్తిలా అనిపించిందప్పుడు.

**– వసుంధర**

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# ఉత్తర రచన

'రచన' చందా నిమిత్తం మల్టీసిటీ చెక్ ద్వారా రు. 450/– ఈ ఉత్తరంతో పాటు పొందుపరచడమయినది. జరిగిన ఆలస్యానికి ....(ఎడిటెడ్). నిజంగా చెప్పాలంటే, 'మే' సంచిక నుంచీ మీరు చేస్తున్నామన్న విజ్ఞాపనలని మీ ఉత్తరం అందిన తర్వాతే చూడడము అయింది. ఉత్తరం రాసి మంచి పని చేశారు.

మీకు, 'రచన' ద్వారా చేసున్న సాహితీసేవకు, అభినందనలు అందిస్తూ....

– చేపూరి శ్రీరామారావు (చండీఘడ్)

నా సబ్ కోడ్ నెం.2206.

దాదాపు 15 సం॥ నుంచి 'రచన' చందాదారునిగా ఉన్నాను. నేను ఈ లెటర్‌తో పాటు రు.450/–కి చెక్కు పంపిస్తున్నాను. మీ గడువు లోపల ఈ ఉత్తరం చేరకపోవచ్చు. మాకు ఆగస్టు 12 నుంచి ట్రైన్ సర్వీసెస్ సరిగా లేవు వరదల కారణంగా. తపాల శాఖ వారి దయతో మీ దగ్గరకు సకాలంలో చేరదని కొరియర్‌లో పంపిస్తున్నాను. మీ ఆగస్టు సంచిక ఇంకా అంద లేదు. బహుశః ఎక్కడో ఉండి ఉంటుంది.

మీ ఒక్క పత్రికే చదువుతాను... మిస్ కాను. దయచేసి ఆలస్యంగా చేరినా 'రచన'ని పంపడం ఆపకండి.

– కె. శ్రీదేవి (మొహిత్ నగర్)

మీ నిబద్ధతకి జోహార్లు! మీ ఇబ్బందులని మా వంటి సామాన్య పాఠకులం ఊహించలేము. తరచూ కేంప్‌లకు వెళ్లే పని వలన మొదటి సంవత్సరం చందా కట్టి వదిలేశాం. బదిలీలు, సంచిక అందక పోవటాలు... మీకు మరింత ఇబ్బంది కలిగించలేక స్టాల్‌లో కొనుక్కుని సంబరపడిన సందర్భాలు వందల్లో ఉన్నాయి. క్రమేపీ, కొంతమంది స్టాల్ యజమానులే తెప్పించడం మొదలెట్టేక, మిగిలిన పత్రికలు, పేపర్స్‌ల మొత్తం ముందుగా జమచేసి క్రమం తప్పక తెప్పించుకొని చదవటం అలవాటయింది. మీ మానస పుత్రిక మరో స్టాల్ యజమాని ఉదరపోషణ చేస్తూండటం నాక్కొంత మనశ్శాంతిని మిగిల్చేది.

పోస్టల్ వారి లీలలు, మీ అసిధారా వ్రతం, పాఠకులపైని మీకున్న ప్రేమ, వృత్తిపట్ల నిబద్ధత 'రచన'ని ఇన్నేళ్ళుగా బోలెడన్ని యిబ్బందులెదురయినా నిలబెట్టేయి. కలకాలం అందరి దీవెనలతో మీరు జీవించాలని కోరుకుంటూ, కోరినట్లుగా రు.1400కి చెక్కు పంపుతున్నాను.

– జి. ముత్తుమారన్ (సికిందరాబాదు)

*(మీ పేరు సుపరిచితం. ఉగాది సంచికకు ప్రత్యేకంగా సొమ్ము పంపిన తొలి రచనాభిమాని మీరే! మీరు ఇండియా పోస్టు వారి లీలలు గుర్తుచేశారు. యాదృశ్చికంగా ఈ రోజు (11, సెప్టెంబరు) చాలా ఉత్తరాలు అందేయి. ఖచ్చితంగా లెక్కపెడితే 62! ఆగస్టు 20వ తేదీ బట్వాడా స్టాంపుతో ఉన్న ఉత్తరాలతో బాటుగా మీ ఉత్తరమూ చేరింది. ఇన్ని ఉత్తరాలూ హనమకొండలోలా కాకుండా ఆలస్యంగానైనా చేతికందేయి. అదే సంతోషం! – సం॥)*

సెప్టెంబరు, 17 సంచిక అందింది. సంపాదకీయం చాలా బాగుంది. 'రచన' ప్రధమ సంచి నుండి, మీరన్నట్లు, 'రేపు గావచ్చు... మరో పదేళ్లకు గావచ్చు' – మీ 'రచన' నిర్వహణా తపశ్చర్య – సంవత్సరాల తరబడి – పరిణామక్రమంలో – మీ నిర్ణయాలన్నీ సరైనవే!... స్ఫురిస్తున్నవే!

మీ నిజాయితీతో చేసిన 'రచన' నిర్వహణా నిర్ణయాలు సమంజసమైనవే! సరికొత్త ప్రణాళికా తృతీయ కారణంగా మీరు చెప్పిన 'స్వార్థం', కార్యదక్షతతో – నిజ పరిస్థితిని ఒప్పుకుంటూనే – చివరి క్షణం వరకు తపశ్చర్య కొనసాగించడమే కదూ?! శుభం! పూర్తిగా కోలుకోండి... ఆరోగ్యవంతులు కండి!

'రచన'కూ, మీకూ సదా అభిమానిని...

– నారాయణ చైతన్య (ఉచ్చిలి)

ఈ నెల మీ మాసపత్రికలో శ్రీమతి ఇంద్రగంటి జానకీబాల గారు బాలసరస్వతీదేవిగారి పరిచయాన్ని కల్గించడం ఎంతో సంతోషాన్నిచ్చింది. సామాన్యులకు అందని ఎన్నో విషయాలని తెలియపరచేరు.

శ్రీమతి బాలసరస్వతిగారు నేటి తరానికి అంతగా తెలియక పోయినా, మన తరానికి సుపరిచితులు. భావకవిత్వం ఊపు మీదనున్న రోజులలో, శ్రీయుతులు బాలాంత్రపు రజనీకాంత రావుగారు, బసవరాజు అప్పారావుగారు,దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు, ఆరుద్రగారు వగైరాల కవితలను అతిమధురంగా, ఆ నాటికీ, ఈనాటికీ వన్నెతగ్గని గాత్రంతో ఆలపించిన మన అందాల బాలసరస్వతి 90 సంవత్సరాల వయసులోనూ *"బాల సరస్వతే!"*

అయితే, బాలసరస్వతిగారి అపురూపమైన పాటలెన్నిటినో ఆ వ్యాసంలో విడచిపుచ్చడం, దానికి సమగ్రతని, సంపూర్ణతని సమకూర్చలేదేమోనని నా భావన.

నాకు తెలిసిన కొన్ని గీతాలను ఇక్కడ పెర్కొంటున్నాను.

*సినీ గీతాలు :*

1. ఓ మలయా పవనమా ...మానవతి (ఇది ప్రైవేటు సాంగ్‌గా పేర్కొన్నారు)
2. చివురుల్లో చిలుక... మా ఇంటి మహాలక్ష్మి
3. హాయి హాయి ఓ పాపాయి... పసుపు కుంకుమ
4. ఏలుకోవయ్యా... చెంచు లక్ష్మి
5 అందాల రాణీ... వీరకంకణం – ఎ.ఎమ్.రాజాతో
6. రా రాదో రాచిలుకా... చిన్న కోడలు – ఎ.ఎమ్.రాజాతో
7. తానేమి తలచేనో... దాంపత్యం – ఎ.ఎమ్.రాజాతో

# చందాదారులకు ముఖ్యవిన్నపం!

సెప్టెంబరు నెల నుంచీ మీరు అందుకునే 'రచన' కవరు మీది మీ చిరునామాతో పాటుగా సబ్‌కోడ్ నెం.తో పాటుగా మీ ఫోన్ నెం. కూడా ఉంటోంది. ఫోన్ నెం. లేకపోయినా (లేదా) తప్పుగా టైపు చేయ బడి ఉన్నా వెంటనే మాకు తెలియజేయగలరు.

కవరు మీది మీ చిరునామా లేబిల్‌ని జాగ్రత్తగా కట్ చేసి, ఆధార్ కార్డ్‌తో పాటుగా భద్రపరచుకుంటే ముందు ముందు ఉపయోగకారిగా ఉంటుంది.

జంటనగరాల్లోని కొందరు రచనాభిమానులు 'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' పంపిణీ ప్రక్రియ మొదలు కాగానే తెలియజేస్తే తామే స్వయంగా వచ్చి తీసుకు వెళ్తామని చెప్పారు.

అలా తీసుకువెళ్లే వెసులుబాటు ఉన్నవారు ఆ వివరం ఫోన్/ఇ-మెయిల్/ఉత్తరం ద్వారా చెబితే వారి పుస్తకాలను విడిగా ప్రక్కన పెట్టి జాగ్రత్త చేయగలము.

8. హృదులు... వీరఖడ్గం - ఘంటసాలతో
9. దాగుడు మూతలు... భక్త మార్కండేయ
10. ఝున్ ఝున్ కంకణములు... తెనాలి రామకృష్ణ
11. లాలీ లాలీ నను కన్నయ్యా... పెద్దరికాలు
12. ఈ మాను పైనుండి... అపవాదు - రఘురామయ్యతో
13. చేస్తాను పెళ్ళి కొడుకును... ???
14. ఉందువో మధురానగరి... ప్రియురాలు
15.ఏమో ఏమనుకొనెనో... వచ్చినకోడలు నచ్చింది
16.మీరైనా చూసి తెలుపరమ్మ... రాజి నా ప్రాణం

*ప్రైవేటు గీతాలు :*

1. కాసంత ఇటు చూడవోయి
2. నీవు లేక నిలువలేను
3. రాలని పూవులు కోసుకొని
4. చెప్పలేదా నీతో ఎప్పుడైనా
5. చిలిపి చిలిపి నవ్వులతో
6. హృదయము కరిగే
7. కనుగొంటి కనుగొంటినీ కంట నేను
8. కనుల దీపికలుంచి మనసు వాకిలి తెరచి
9. కూ అంటూ కూయకే
10. నల్లనివాడా
11. నీ మురళీ నోట్లో వలపు నిండెరా
12. పన్నెండేళ్ళ చిన్నోడే
13. రమ్మనవే

ఈ పాటలు నా వద్ద ఉన్నాయి.కావలిస్తే మీరుగాని, మీ పాఠకులుగాని సంప్రదించవచ్చును. ఇవేకాక, ఇతరమయిన పాత పాటలు కూడా ఉచితంగా లభిస్తాయి.

నా ఫోన్ నంబర్ : 8143822009

*- నరసింహమూర్తి వడ్లమాని (హైదరాబాదు)*

మీరు పంపిన చందాకాలపరిమితి పూర్తి అయిందని తెలిపిన ఉత్తరం అందినది. ఇందులో 36 సంచికలకి రు. 1050/-కి డి.డి. పంపుతున్నాను. డ్రాఫ్టు పంపడం ఆలస్య మైనందుకు ......(ఎడిటెడ్). మీ మొదటి ఉత్తరం అందిన వెంటనే జూన్ 6న రు. 1050/-కి డి.డి. తీసుకొని ఆర్డినరీ పోస్టులో పంపాను. ఆగస్టు నెలాఖరికి మీరు పంపిన రెండవ రిమైండర్ వచ్చేదాకా అది అందలేదని తెలియలేదు. మీతో ఫోన్‌లో మాట్లాడి, బాంకు వాళ్లతో మాట్లాడి, పోస్టాఫీసులో కనుక్కుని ఈ డ్రాఫ్టు తీసుకున్నాను. బేంకు వాళ్లు ఆ డి.డి. కాష్ అవ్వలేదని, ఎక్కడో పోయిందని చెప్పారు. రు. 500/- స్టాంప్ పేపరు మీద వ్రాసి ఇస్తే డూప్లికేటు ఇస్తామన్నారు. రు. 1000/- కోసం రు. 500/- ఖర్చుచెయ్యడం దండగని పూరుకుని, వేరే డి.డి. తీసుకున్నాము. దీనితో చాలా ఆలస్యమైంది. జాగ్రత్త కోసం కొరియరులో పంపుతున్నాను. మీకు శ్రమ ఇస్తున్నందుకుఏమీ అనుకోరని తలుస్తాను.

నాకు 'రచన' ఒక్కటి కూడ వదలడం ఇష్టంలేదు. 20ఏళ్ల నుంచీ ఒక్కటి కూడ వదలకుండా చదివేను. అల్లాగే మిగిలిన 'రచన'లు, రజతోత్సవ సంచిక కోసం ఎదురు చూస్తున్నాను.

- పోతరాజు లక్ష్మి (పూణే)

*(మీరు తీసుకున్న శ్రమాదులు మీకు 'రచన' పట్ల ఉన్న గాఢానురక్తికి నిదర్శనం! చాలా సంతోషం! చెక్కులైతే అవి కాష్ అయితే వెంటనే పంపినవారికి తెలుస్తుంది. డి.డి.లు అలా తెలిసే అవకాశం లేదుగాబట్టే సామాన్యంగా వెంటనే వారికి ఫోన్ చేసి అందిందని చెబుతుంటాను. మీకు పోస్టలు కష్టాలు ఒక్కసారే! మాకు ప్రతీ నెలా... రోజూ అనుభవమే! అందుకే 2018లో కొరియర్ వ్యవస్థను ఆశ్రయించబోవడం ... చూదాం ఆ అనుభవం ఎలా ఉంటుందో! - సం॥)*

✪

## చందాదారులారా మీ ఫోన్ నెంబరు ?... దయచేసి తెలియజేయండి!

2018లో ప్రచురింపబడే 'రచన'లను కొరియర్ ద్వారా పంపాలన్న ఆలోచనలో ఉన్నాము. దానికి ఫోన్ నెం. తప్పనిసరి అన్న విషయం అందరికీ తెలిసిందే! ఆ కారణంగా ఇదివరలో ఫోన్ నెం. తెలియజేయని చందాదారులందరూ వారి ఫోన్ నెంబరు ఇ-మెయిల్/ఫోన్/ఉత్తరం ద్వారా వీలైనంత త్వరగా తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

– సంపాదకుడు

కథాపీఠం

## 2018లో పురస్కార ప్రదాతలకు ముఖ్య విన్నపం!

1997 దీపావళి సంచిక నుంచీ నిర్వహింపబడుతోన్న ఈ శీర్షిక ఇచ్చిన స్ఫూర్తి రచనాభిమానులను ఎంతగా ఆకట్టుకున్నదంటే చాలామంది కోరికను సకాలంలో అమలు చేయడంలో అశక్తులమౌతూ వస్తున్నాము.

2017 దీపావళి నాటికి కథాపీఠం పురస్కారం పొందిన కథల సంఖ్య **305** అవుతుంది.

2018 నుంచీ ఉగాది, పంద్రాగస్టు, దీపావళి పండుగలకు ప్రత్యేక సంచికలను వెలువరించాలన్న నిర్ణయం తీసుకున్న దరిమిలా ఇప్పుడిస్తున్న పురస్కారం బహుమతి మొత్తాన్ని గణనీయంగా పెంచడానికి నిర్ణయించడమైంది. అందుకనుగుణంగా, కథకుల సహకారంతో, కథాపీఠం కథల స్థాయిని పెంచాలనేది కూడా మా ప్రగాఢ సంకల్పం!

ఇప్పటివరకూ కొందరు రచనాభిమానులు ప్రతీ ఏడాదీ పురస్కారాలను నిర్ణీత నెలలో ఇస్తూ వస్తున్నారు. 2018 నుంచీ అమలు కానున్న కొత్త ప్రణాళిక ప్రకారం మూడు ప్రత్యేక సంచికలలో దేనిలో వారి వారి పురస్కారాలు ప్రచురింపబడాలనుకుంటున్నారో, ఒక అవగాహనకు వచ్చి, తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

2018లో కథాపీఠం శీర్షికకు ఎంపికైన ప్రతి కథకూ **రు. 3,500/–** చొప్పున పురస్కార బహుమతితో బాటుగా చిరుజ్ఞాపికను కూడా ఎప్పటిలా అందజేయడం జరుగుతుంది.


ప్రత్యేక సంచికల ఖరీదు చాలా ఎక్కువ కాబట్టి కథకులకు ఉచితప్రతి పంపడం మాకు సాధ్యం కాదు.

అందుకే పురస్కారప్రదాతల తరఫున ఉచితప్రతిని కథకులకు పంపాలని నిర్ణయించడమైంది.


ఆ కారణంగా, ఇకమీదట, పురస్కారప్రదాతలు తమ తరఫునగానీ, తమ వారి తరఫునగానీ కథకులకు కథాఫీఠం పురస్కారం అందజేయడానికిగాను **రు. 5,000/–** పంపవలసి ఉంటుంది.

– సంపాదకుడు

## 'చిర స్మరణీయం'




# 'రెండు' కార్టూన్లు



వచ్చే సంచిక : 26వ వార్షిక ప్రత్యేక సంచిక

పేజీలు : 140 :: వెల : రు. 50/-

రాచకొండ విశ్వనాథశాస్త్రి

బీనాదేవి పెద్ద కథ : మరొక్క ఏడాది (బ్రహ్మరాత)

జొన్నలగడ్డ రామలక్ష్మి : ఎలక్షాన్ : పాలెపు బుచ్చిరాజు : ఇంద్రగంటి జానకీబాల

పి.వి. శేషారత్నం : కె.వి.ఎస్. యోగానంద్ : గుడ్లదొన సరోజిని

రాగ్ సావేరి : పాండ్రంకి సుబ్రమణి : స్వాతి శ్రీపాద : పి.బి. రాజు

కాశీభొట్ల సత్యనారాయణ : పోడూరి కృష్ణకుమారి : వి. పద్మినీదేవి

అనువాద కథ :: కొంకిణి : చంద్రకాంత్ నేని : తెలుగు : కమలాసనుడు

సాహితీవైద్యం : వసుంధర

మల్లాది వెంకట కృష్ణమూర్తి : ఫేమిలీ ఆల్బమ్

ప్రత్యేక రచనలు :

కిరణ్‌ప్రభ :: 'సిరివెన్నెల' సీతారామశాస్త్రి :: కారాగారి ఓ అజ్ఞాత అభిమాని

## పాత 'రచన'లు పొందే విధానం

చాలాకాలంగా కొత్తగా చేరుతున్న చందాదారులైతేనేమి, పాత పాఠకులైతేనేమి, పాత సంచికల కొరకు తరచుగా రాస్తున్నారు. ఇలా పాత సంచికలు అవసరమైన రచనాభిమానుల సౌకర్యార్థం స్టాకు వివరాలు :

| నెం. | వివరాలు | సంచికలు | వెల | బరువు | పోస్టేజి | రిజిస్ట్రేషన్ |
|---|---|---|---|---|---|---|
| 12. | జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక '99 | 5 | రు. 90/- | 750గ్రా | రు.23/- | రు. 17/- |
| 19. | జనవరి '04 - డిసెంబర్ '04 (విడి సంచికలు) | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 21. | జనవరి '06 - డిసెంబర్ '06 (విడి సంచికలు) | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 22. | జనవరి '07 - డిసెంబర్ '07 (విడి సంచికలు) | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 23. | జనవరి '08 - డిసెంబర్ '08 (విడి సంచికలు) | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 24. | మార్చి '09 - డిసెంబర్ '09 (విడి సంచికలు) | 10 | రు. 250/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 25. | జనవరి '10 - డిసెంబర్ '10 (విడి సంచికలు) | 12 | రు. 300/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 26. | జనవరి '11 - డిసెంబర్ '11 (విడి సంచికలు) | 12 | రు. 300/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 27. | జనవరి '12 - డిసెంబర్ '12 (విడి సంచికలు) | 12 | రు. 300/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 28. | జనవరి '13 - డిసెంబర్ '13 (విడి సంచికలు) | 12 | రు. 305/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 29. | జనవరి '14 - డిసెంబర్ '14 (విడి సంచికలు) | 13 | రు. 390/- | 1800గ్రా | రు.74/- | రు. 17/- |
| 30. | జనవరి '15 - డిసెంబర్ '15 (విడి సంచికలు) | 17 | రు. 510/- | 1850గ్రా | రు.92/- | రు. 17/- |
| 31. | జనవరి '16 - డిసెంబర్ '16 (విడి సంచికలు) | 12 | రు. 360/- | 1800గ్రా | రు.74/- | రు. 17/- |

.పాత సంచికలు కావలిసిన వారు వాటి ఖరీదును మనిఆర్డరు/మల్టి-సిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ (టు బి డ్రాన్ ఇన ఫేవర్ ఆఫ్ 'ఎమ్/ఎస్. రచన' పేయబుల్ ఎట్ హైదరాబాద్ ) ద్వారా పంపితే తిరుగు టపాలో రిజిస్టర్ పోస్టు ద్వారా పంపగలము.

ఈ అవకాశం కొద్దిగా ఉన్న స్టాకు అయిపోయేటంతవరకు మాత్రమేనని గమనించగలరు.

**ముఖ్య గమనిక :** మీకు కావలసిన సెట్‌లను 'రచన' తాజా సంచికలో ప్రచురింపబడిన జాబితా నుండే ఎంపిక చేసుకోవాలి. పాత సంచికలలోని జాబితాలలో నుండి ఎంపిక చేసుకోకూడదు.

స్వంతదారు. సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త : వై.వి.యస్.ఆర్.యస్. శాయి :: దూరవాణి : 27071500
చిరునామా : 'యద్దలపాటివారి ఇల్లు' ; 1-9-286/2/పి, విద్యానగర్ ; హైదరాబాదు - 500 044
ముద్రణ : చరిత ఇంప్రెషన్స్, 1-9-1126/బి ; అజామాబాద్ ; హైదరాబాదు - 500 020

అలనాటి

బాపు

బొమ్మలతో

ఆనాటి ఆహ్లాదకర కథలు

(1957 - 1968)

సరికొత్త బాపు ముఖచిత్రాలతో

1/4 డెమీ సైజులో

450 పేజీలు :: వెల : రు. 800/-

ఆగస్టు 2018 విడుదల !!!

వాహిని బుక్స్

"యడ్లపాటివారి ఇల్లు"
ఇం.నెం. 1-9-286/2/P - (రాంనగర్ గుండు దగ్గర)
విద్యానగర్ :: హైదరాబాద్ - 500044
ఫోన్ : 040 - 2707 1500

100 RACHANA ENTINTI PATRIKA (MONTHLY) : OCT., 2017 : RNI NO. APTEL/2001/4453 : Postal Regn. No. H/SE-745/2015-2017
DATE OF PUBLICATION : 27-09-2017 :: DATE OF POSTING : 1st (or) 2nd of Every Month

# రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి

## ఐదవ భాగంగా



రచన

ప్రతిష్ఠాత్మక

## ఉగాది ప్రత్యేక సంచిక



(307-350) :: 400 పేజీలు :: వెల : రు.1400/- :: బకాయిలు లేని చందాదారులకు ఉచితం!

### ఈ సంచికలో....

'రచన' వస్తోందొస్తోందన్న తొలి ప్రకటన నాటినుంచీ 'రచయితలచే నిర్వహింపబడుతున్న ఏకైక పత్రిక!' అని రాస్తూ వస్తోన్న దానిలోని అంతరార్థం నుంచీ అనేకానేక విశేషాలతో పాటుగా పాతికేళ్లుగా రచనానుబంధం కలిగిన ముగ్గురు ప్రముఖ రచయితల ప్రత్యేక (సరికొత్త) రచనలూ, తెలుగు మాసపత్రికల చరిత్ర తాలూకు సూచనామాత్ర విశేషాలూ, ఇరవై మంది అలనాటి అపురూప చిత్రకారుల అపురూప వర్ణచిత్రాలూ ప్రత్యేకం!

ఇంకా రచనాభిమానుల ఊహకందని విశేషాలూ, రచనలూ ఎన్నో...ఎన్నెన్నో...!!!

### ఇవేకాక ఇంకా...

శ్రీరమణ : వసుంధర : కవన శర్మ : వివిన మూర్తి : ఎలక్ట్రాన్ : పాలెపు బుచ్చిరాజు : ఏల్చూరి విజయరాఘవరావు : బాలి : భమిడిపాటి గౌరీశంకర్ (కరుణాకర్ చిట్టచివరి రేఖాచిత్రంతో)

తదితరుల సరికొత్త కథలు ప్రత్యేక ఆకర్షణ!

కె. రామమోహనరాయ్ (ఏనుగుల వీరాస్వామయ్య కాశీయాత్ర) :: అధికారి వేణుగోపాలరావు (నా కవిత్వంబు నిజము కర్ణాట భాష) గారల వ్యాసాలు మరీ ప్రత్యేకం!

బాపుగారి అప్రకటిత డూడిల్స్ - 53 :: జయదేవ్‌గారి సరికొత్త కార్టూన్లు - 40

'రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి' నాలుగు భాగాలుగా, దాదాపు 1600 పైచిలుకు పేజీలతో, ఐదవ భాగం 'రచన ఉగాది ప్రత్యేక సంచిక'గా దాదాపు 400 పైచిలుకు పేజీలతో (1/4 డెమి సైజులో, మంచి కాగితం మీద) అపురూపంగా వెలువడనున్నాయి!

**ఈ ప్రచురణలలో భాగస్వామ్యం పొందని వారికి :**

**రచన రజతోత్సవ విహంగ వీక్షణ సంపుటి ఐదు భాగాల తాలూకు మద్దతు ధరవరలు**

✪ మొదటి నాలుగు భాగాలు : రు. 3,500/- (కొరియర్ ఖర్చులతో కలిపి)

✪ ఉగాది ప్రత్యేక సంచిక/ఐదవ భాగం : రు. 1,400/- (కొరియర్ ఖర్చులతో కలిపి)

✪ ఐదు భాగాల పూర్తి సెట్ : రు. 5,000/- (కొరియర్ ఖర్చులతో కలిపి)

ఈమేరకు పై ప్రచురణలను స్వంతం చేసుకోదల్చుకున్న వారు ముందుగా ఫోన్(040-27071500)లో సంప్రదించి, ప్రతుల లభ్యత నిర్ధారించుకొని మాత్రమే "ఎమ్/ఎస్. రచన" పేరిట సొమ్ము పంపగలరు.

**విడుదల :: సంక్రాంతి : ఉగాది**